వడ్డీ లేని రుణాల నిధులేవి?

- 7 నెలలుగా విడుదల చేయని సర్కార్

హైదరాబాద్, అక్టోబర్ 7 (నమస్తే తెలంగాణ): మహిళా స్వయం సహాయక సంఘాల(ఎస్‌హెచ్‌జీ)కు వడ్డీ లేని రుణాల పథకం ఆరంభ శూరత్వంగా వెక్కిరిస్తున్నది. మహిళా స్వయం సహాయక సంఘాలు తీసుకున్న రుణాలకు అయ్యే వడ్డీని తామే చెల్లిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించింది. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో మొదటి మూడు నెలల వడ్డీని చెల్లించింది. కానీ, ఏడు నెలలుగా వడ్డీ డబ్బులు నయాపైసా కూడా చెల్లించలేదని మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు చెప్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నెలకు రూ.100 కోట్లు బ్యాంకులకు చెల్లించాల్సి ఉంటుంది. దీంతో ఏడు నెలలుగా రూ.700 కోట్లు పెండింగ్‌లో ఉన్నట్టు సమాచారం. ప్రభుత్వం పెండింగ్ నిధులు విడుదల చేయాలని మహిళా సభ్యులు కోరుతున్నారు.

ఏడేండ్ల ప్రణాళికలు సిద్ధం చేయండి: భట్టి

హైదరాబాద్, అక్టోబర్ 7 (నమస్తే తెలంగాణ): రాబోయే ఏడేండ్ల విద్యుత్తు సరఫరా చేసేందుకు కావాల్సిన ప్రణాళికలు సిద్ధం చేయాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విద్యుత్తుశాఖ అధికారులను ఆదేశించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడానికి రీసెర్చ్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. సోమవారం టీజీ ట్రాన్స్‌కో సంస్థ బలోపేతంపై సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. రాబోయే రోజుల్లో 27వేల మెగావాట్ల డిమాండ్‌ను అధిగమించేందుకు యాక్షన్‌ప్లాన్ సిద్ధం చేయాలని సూచించారు. సమావేశంలో ఇంధన శాఖ కార్యదర్శి రోనాల్డ్‌రోస్, డిప్యూటీ సీఎం కృష్ణభాస్కర్, ట్రాన్స్‌కో జేఎండీ శ్రీనివాస్‌రావు, డైరెక్టర్లు పాల్గొన్నారు.

గురుకుల సమస్యలను పరిష్కరించండి

- భట్టికి గురుకుల జేఏసీ వినతి

హైదరాబాద్, అక్టోబర్7 (నమస్తే తెలంగాణ): గురుకులాల్లోని సమస్యలను పరిష్కరించాలని గురుకుల సంఘాల జేఏసీ నేతలు మామిడి నారాయణ, డాక్టర్ మధుసూదన్‌రెడ్డి సోమవారం ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను కలిసి వినతిపత్రం అందజేశారు. గురుకులాలకు శాశ్వత భవనాలను ఏర్పాటుపై ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని, ప్రస్తుతం అద్దె భవనాల్లోనే కొనసాగుతున్న నేపథ్యంలో గురుకుల పనివేళలను తక్షణం మార్చాలని కోరారు. జేఏసీ నేతలు నర్సింహులు గౌడ్, గణేశ్, భిక్షం యాదవ్, వేదాంత చారి తదితరులు పాల్గొన్నారు.

అమిత్‌షాతో రేవంత్ ఏకాంత భేటీ

- కేంద్రమంత్రి ఇంటికి వెళ్లి కలిసిన సీఎం
- ఇరువురి మధ్య అరగంటకుపైగా సమావేశం
- వివరాలు వెల్లడించని కేంద్రహోంశాఖ, సీఎం కార్యాలయాలు

హైదరాబాద్, అక్టోబర్ 7(నమస్తే తెలంగాణ): కేంద్ర హోం మంత్రి, బీజేపీ అగ్ర నాయకుడు అమిత్‌షాను ఆయన నివాసంలో ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి సోమవారం కలుసుకున్నారు. వీరిద్దరూ సుమారు అరగంట పాటు ఏకాంతంగా భేటీ అయినట్టు తెలిసింది. కేంద్ర హోంశాఖ ఢిల్లీలోని విజ్ఞాన్‌భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరైన సీఎం రేవంత్ రెడ్డి.. సమావేశం ముగిసిన వెంటనే మూడున్నర గంటలకు కృష్ణమీనన్ మార్గ్‌లోని అమిత్‌షా ఇంటికి వెళ్లారు. రేవంత్‌రెడ్డితోపాటు మాజీ ఎంపీ, ఢిల్లీలో రాష్ట్ర ప్రతినిధి ఏపీ జితేందర్‌రెడ్డి, నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్‌రెడ్డి కూడా అమిత్‌షా నివాసానికి వెళ్లారు.అయితే, వీరిద్దరు ఆ భేటీలో లేరు. అమిత్‌షా, రేవంత్‌రెడ్డిల మధ్య సుధీర్ఘంగా అనేక అంశాలపై చర్చ జరిగినట్టు ఢిల్లీలోని మీడియా వర్గాలు చెప్తున్నాయి. ఈ భేటీపై అటు అమిత్‌షా కార్యాలయంకానీ, ఇటు సీఎం కార్యాలయం కానీ ఎటువంటి స్పష్టతనివ్వలేదు. ఏకాంతంగా ఎందుకు భేటీ అయ్యారన్న ప్రశ్నకు ఎవ్వరూ సమాధానం చెప్పడం లేదు. రేవంత్‌రెడ్డి రాష్ట్రానికి సంబంధించిన ఏదైనా అంశాన్ని కేంద్ర మంత్రి అమిత్‌షా దృష్టికి తీసుకెళ్లాలనుకుంటే విజ్ఞాన్‌భవన్‌లో జరిగిన సమావేశంలోనే ఆయనతో మాట్లాడే అవకాశం ఉన్నది. కొన్ని రాష్ట్రాల హోంశాఖ మంత్రులు, అమిత్‌షాను కలిసి తమ రాష్ట్రాలకు సంబంధించిన అంశాలను చర్చించారు. అధికారులు కూడా అక్కడే అందుబాటులో ఉండడంతో అమిత్‌షా అడిగిన ప్రశ్నలకు కూడా సులువుగా సమాధానం ఇచ్చారు. తెలంగాణ ముఖ్యమంత్రి హోంమంత్రి అమిత్‌షాను వెళ్లి కలువడం కాంగ్రెస్ పార్టీలో కూడా చర్చనీయాంశమైంది. చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి కూడా అమిత్‌షాను కలిశారు. రేవంత్‌రెడ్డి కలువడానికి కొద్దిసేపు ముందే వీరి భేటీ జరగడం గమనార్హం. అయితే, తాను అమిత్‌షాను మర్యాదపూర్వకంగా కలిశానని, ఏలాంటి రాజకీయపరమైన చర్చ జరగలేదని విశ్వేశ్వర్‌రెడ్డి చెప్పారు.

మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాల భేటీ

మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాల అధికారులు, మంత్రులతో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా విజ్ఞాన్‌భవన్‌లో ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, నిత్యానంద రాయ్, జువల్ ఓరం, మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ షిండే, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణుదేవ్ సాయ్, మధ్యప్రదేశ్ సీఎం మోహన్‌యాదవ్, ఒడిశా సీఎం చరణ్‌మాంఝీ, ఏపీ హోంశాఖ మంత్రి అనిత, బెంగాల్ తదితర రాష్ట్రాలకు చెందిన అధికారులు, మంత్రులు హాజరయ్యారు. తెలంగాణ నుంచి సీఎంతోపాటు రాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శి శాంతికుమారి, డీజీపీ జితేందర్, ఇంటెలిజెన్స్ డీజీ శివధర్ రెడ్డి, సీఎంవో ముఖ్యకార్యదర్శి శేషాద్రి, ఎస్ఐబీ డీఐజీ బడుగుల సుమతి తదితరులు కూడా హాజరయ్యారు. కేంద్ర ప్రభుత్వం మావోయిస్టుల ఏరివేతకు సంపూర్ణ మద్దతు ఇస్తుందని, రాష్ట్రాలు సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లాలని ఈ సందర్భంగా అమిత్‌షా చెప్పారు. 2026 నాటికి దేశంలో మావోయిస్టులను రూపుమాపాలన్నదే తమ లక్ష్యమని అన్నారు. నిఘా వ్యవస్థను పటిష్ఠపరచుకోవాలని, రాష్ట్రాలకు ఈమేరకు అవసరమైన సహాయాన్ని కేంద్ర ప్రభుత్వం అందిస్తుందని చెప్పారు.

ఆయిల్‌పామ్, డ్రిప్‌కు 227.66 కోట్లు

హైదరాబాద్, అక్టోబర్ 7(నమస్తే తెలంగాణ) : ఆయిల్‌పామ్ సబ్సిడీకి రూ.176 కోట్లు, డ్రిప్ పథకానికి రూ.51.66 కోట్లు కలిపి మొత్తం 227.66 కోట్లు మంజూరు చేస్తూ సోమవారం వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నిధులు ఎప్పుడు విడుదల చేస్తారనేదానిపై మాత్రం స్పష్టత ఇవ్వలేదు.

దేవి 70 ఎంఎం ఎ/సి - ఆర్‌టిసి క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
మెగా 70 ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్, మల్లికార్జున /భ్రమరాంబ కాంప్లెక్స్ - కూకట్‌పల్లి
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ | సుధ - శాలిబండ | ఎంక్యూబ్ - అత్తాపూర్
పీవీఆర్ కె - బంజారాహిల్స్ | ఐనాక్స్ - బంజారాహిల్స్ | ఎఎంబి - గచ్చిబౌలి
పీవీఆర్ సెంట్రలిమాల్ - పంజాగుట్ట | జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ | ఎఎఎ - అమీర్‌పేట్
పీవీఆర్ ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ | ఎం.పి.మాల్ - కాచిగూడ | లక్ష్మీకళ - మూసాపేట్
పీవీఆర్ నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి | సత్యనెక్లెస్ మాల్ - కవాడిగూడ | ఐనీ స్క్వేర్ - ఉప్పల్
పీవీఆర్ గలేరియా - పంజాగుట్ట | అశోక ఎ/సి - వై.జంక్షన్ | ఎం.జె.ఆర్ - నారపల్లి
పీవీఆర్ పివిఆర్ - ఎర్రమంజిల్ | PRISM మాల్ - గచ్చిబౌలి | జిపిఆర్ - కూకట్‌పల్లి
పీవీఆర్ పీవిఆర్ - మూసారంబాగ్ | మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ | ఏషియన్‌రాధిక - కాప్రా
పీవీఆర్ ప్రెస్టన్ ప్లైమ్ - గచ్చిబౌలి | మీరజ్ సినిమాస్ - ఐదీఎల్ | సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి
పీవీఆర్ ఐకాన్ - హైటెక్ సిటీ | మీరజ్ సినిమాస్ - చందానగర్ | విజయలక్ష్మి - ఎల్‌బినగర్
పీవీఆర్ ATRIUM మాల్ - గచ్చిబౌలి | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి | టివోలి - సికింద్రాబాద్
పీవీఆర్ ఎస్2 ఎ/సి - మల్లాపూర్ | లక్ష్మీనరసింహ - మియాపూర్ | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
లులు మాల్ - కూకట్‌పల్లి | ఎంఎంబి ఎ/సి - గచ్చిబౌలి | సినీమార్ట్ - ఆర్.సి.పురం
CCPL - మల్కాజ్‌గిరి | ఎంఎంఆర్ - మౌలాలి | అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
డి.ఎల్.ఎస్ - ఉప్పల్ | మోవీటైమ్ ప్లాటినమ్ - అమీర్‌పేట్ | షా కాంప్లెక్స్ - చింతల్
మంత్రామాల్ - అత్తాపూర్ | మోవీటైమ్ ప్లైమూల్ - సనత్‌నగర్ | జెపి ఎ/సి - చందానగర్
మోవీటైమ్ ప్లాటినమ్ - గచ్చిబౌలి
జెమిని కాంప్లెక్స్ - వరంగల్ | ఎడిబి ఎ/సి - మహబూబ్‌నగర్ | విష్ణురామ్ ఎ/సి - కోదాడ | పివిఆర్ సినిమా - ఆర్మూర్
ఏకోద 70 ఎ/సి - ఖమ్మం | ఏషియన్ తిరుమల - సూర్యాపేట్ | విట్రోస్ ఎ/సి - మిర్యాలగూడ | SVC మల్టిప్లెక్స్ - గద్వాల్
SVC ప్రతిమా - కరీంనగర్ | ఏషియన్ శ్రీదేవి - హన్మకొండ | SVC జెమిని - మంచిర్యాల | మిరజ్ సినిమాస్ - రాయచూర్
ఏషియన్‌రాజా దీక్షిత్ - కరీంనగర్ | పివిఆర్ వేణు - నిజామాబాద్ | పివిఆర్ సినిమాస్ - గద్వాల్ | మరియు మీ అభిమాన థియేటర్లలో

ఉత్పాదక వ్యయంలో ఇంత తేడానా?

- బొగ్గు బావుల దగ్గరే ఆగిపోతే సంస్థ నిర్వీర్యం
- ప్రత్యామ్నాయ రంగాలలోకి ప్రవేశించాలి
- ఉత్పాదక వ్యయాన్ని తగ్గించాలి: మంత్రి భట్టి
- సింగరేణి కార్మికులకు లాభాల బోనస్ చెక్కుల పంపిణీ

హైదరాబాద్, అక్టోబర్ 7 (నమస్తే తెలంగాణ): సింగరేణి బొగ్గు ఉత్పాదక వ్యయంలో వ్యత్యాసం పట్ల డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అసంతృప్తి వ్యక్తంచేశారు. పర్మినెంట్ కార్మికులు ఓపెన్‌కాస్ట్‌లో ఉత్పత్తిచేసే బొగ్గు టన్నుకు రూ.3,500, అండర్‌గ్రౌండ్‌లో ఉత్పత్తిచేసే బొగ్గుకు రూ.9,000 అవుతున్నది. అదే ఔట్‌సోర్సింగ్ కార్మికులు ఓపెన్‌కాస్ట్‌లో చేసే ఉత్పత్తికి టన్నుకు రూ.1,500 మాత్రమే అవుతున్నది. దీనిపై మంత్రి స్పందిస్తూ.. ఇంత వ్యత్యాసమా? అని ప్రశ్నించారు. ఈ వ్యత్యాసాన్ని సవరించి, ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించినప్పుడే సింగరేణికి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. సింగరేణి కార్మికులకు సోమవారం లాభాల బోనస్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రజాభవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ దసరా సందర్భంగా ఈ నెల 11న ప్రతి గని ముందు సంస్థ నిధులతో ప్రత్యేక విందు ఏర్పాటు చేయాలని, ఆ సమయంలో ఉత్పాదకతపై కార్మికులకు అవగాహన కల్పించాలని చెప్పారు. వైద్యసేవల పరిమితిని రూ.8 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచుతున్నట్టు ప్రకటించారు. సింగరేణి ప్రాంతంలోని ఖాళీ స్థలాలు భవిష్యత్తులో గ్రీన్ ఎనర్జీకి ఆవాసాలుగా మారనున్నాయని, అవి సింగరేణికి ఆదాయాన్ని సమకూర్చే ఆస్తులని ఆయన అభివర్ణించారు. ప్రపంచం యావత్తు కార్బన్ ఫ్రీ వరల్డ్‌గా బొగ్గు వినియోగాన్ని తగ్గిస్తూ, థర్మల్‌ప్లాంట్లను మూసివేస్తూ ముందుకెళుతున్నదని అన్నారు. సింగరేణి సంస్థ బొగ్గు బావుల దగ్గరే ఆగిపోతే సంస్థ నిర్వీర్యమయ్యే ప్రమాదం ఉందని చెప్పారు. సింగరేణిని నిలబెట్టాలని గ్రీన్‌పవర్, లిథియం బ్యాటరీ రంగంలోను ప్రవేశించనున్నామని చెప్పారు.

1800 ఉద్యోగాల భర్తీ: శ్రీధర్‌బాబు

తమ ప్రభుత్వం చెన్నూరు, రామగుండంలో నైపుణ్యకేంద్రాలను ఏర్పాటు చేసిందని, 1800లకు పైగా ఉద్యోగ నియామకాలు చేపడుతున్నామని ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చెప్పారు. సింగరేణిలో విద్య, వైద్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్టు రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. శ్రీరాంపూర్ డివిజన్‌ను ప్రభుత్వం అన్ని రకాలుగా విస్మరించిందని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్ రావు ఫైర్ అయ్యారు. 'మేం బంద్‌పెడితే సింగరేణియే బంద్ అయితది.. గుర్తుంచుకోండి' అంటూ హెచ్చరించారు.

మక్కాన్‌సింగ్ కినుక..

చెక్కుల పంపిణీ సందర్భంగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ ఠాకూర్ కినుక వహించారు. మొత్తంగా 25 మందిని చెక్కుల పంపిణీ కోసం ఎంపికచేయగా, తొలుత అత్యధిక మస్టర్లు గల కార్మికులను వేదికపైకి పిలిచారు. అయితే భట్టి విక్రమార్క, మంత్రులు ఎమ్మెల్యేలు ఒకరిద్దరికి చెక్కులిచ్చి వెళ్లిపోయారు. దీంతో రామగుండం రీజియన్ కార్మికులకు ఆలస్యంగా చెక్కులివ్వడంతో తాను ఉన్నప్పుడు వారిని పిలవాల్సిందని అంటూ మక్కాన్‌సింగ్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ వెళ్లిపోయారు.

సమస్యల ఏకరువు..

కార్మికులకు బోనస్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు సింగరేణి ప్రాంత ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివరావు, గడ్డం వినోద్, గడ్డం వివేక్, డాక్టర్ మట్టా రాగమయి, గండ్ర సత్యనారాయణరావు, కోరం కనకయ్యలు సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్మికులకు ఇండ్ల స్థలాలు, సొంతింటి పథకాన్ని రూపొందించాలని, ఖాళీగా ఉన్న క్వార్టర్లను రిటైర్డ్ కార్మికులకు నామమాత్రపు రుసుముకు కేటాయించాలని, రిటైర్డ్ ఉద్యోగులకు ఆసరా పెన్షన్ల కంటే తక్కువగా వస్తోందని, పెన్షన్ మొత్తాన్ని పెంచాలని, కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు పెంచేందుకు జీవో –22ను అమలుచేయాలని, సింగరేణి ప్రాంతంలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటళ్లు నిర్మించాలని, రేషన్‌కార్డులు ఇవ్వాలని, ఆసరా పెన్షన్లు వర్తింజేయాలని ఉద్యోగావకాశాలు కల్పించాలని కోరారు.

స్థానికతపై చట్టసవరణ తప్పనిసరి

- ఆ తరువాతే జీవో 317 ఉద్యోగుల బదిలీలు..
- క్యాబినెట్ సబ్ కమిటీకి న్యాయనిపుణుల నివేదన

హైదరాబాద్, అక్టోబర్7 (నమస్తే తెలంగాణ): 317జీవో ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రెసిడెన్షియల్ ఆర్డర్‌లో స్థానికతకు అవరోధంగా ఉన్న చట్టపరమైన క్లాజ్‌లను సవరించాల్సి ఉందని అడ్వకేట్ జనరల్, న్యాయవిభాగం అధికారులు వెల్లడించారు. 317 జీవోపై ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘానికి నివేదించారు. మంత్రివర్గ ఉపసంఘం చైర్మన్, మంత్రి దామోదర రాజనర్సింహ అధ్యక్షతన సచివాలయంలో సోమవారం భేటీ జరిగింది. కమిటీ సభ్యులు, రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, న్యాయనిపుణులు సుదీర్ఘంగా చర్చించారు. అయితే, ప్రెసిడెన్షియల్ ఆర్డర్‌లో స్థానికత అంశానికి అవరోధంగా ఉన్న చట్టపరమైన క్లాజ్‌లను సవరించడానికి కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయాలని అడ్వకేట్ జనరల్, లా డిపార్ట్‌మెంట్ అధికారులు క్యాబినెట్ సబ్ కమిటీకి నివేదించారు. అనంతరం న్యాయ వివాదాలు లేకుండా 317జీవోలో ఉద్యోగుల కేటాయింపు జరగాలని క్యాబినెట్ సబ్ కమిటీ అభిప్రాయపడింది. సమావేశంలో రాష్ట్ర జీఏడీ ముఖ్య కార్యదర్శి మహేశ్‌కుమార్, విద్యాశాఖ డైరెక్టర్ వెంకటనరసింహారెడ్డి, పీఆర్సీ చైర్మన్ శివశంకర్, న్యాయశాఖ అధికారులు, వివిధ ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

మాఫీపై చెప్పిందేమిటి.. చేసిందేమిటి?

- సీఎం రేవంత్‌రెడ్డివన్నీ అబద్ధాలే
- మహారాష్ట్రలో కాంగ్రెస్‌కు మేలు కోసమే ప్రధానికి సీఎం లేఖ
- ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

హైదరాబాద్, అక్టోబర్7 (నమస్తే తెలంగాణ) : రుణమాఫీపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్తున్నవన్నీ అబద్ధాలేనని బీజేపీ శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి మండిపడ్డారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మేలు చేసేందుకే ప్రధాని మోదీకి సీఎం లేఖ రాశారని విమర్శించారు. ఈ మేరకు సోమవారం ఆయన సీఎం రేవంత్‌రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. ప్రధానికి సీఎం రేవంత్ రెడ్డి రాసిన లేఖను తాము ఖండిస్తున్నట్టు చెప్పారు. 'రుణమాఫీపై కాంగ్రెస్ చెప్పిందేమిటి?, చేసిందేమిటి? వాస్తవాలపై బహిరంగ చర్చకు రావాలి' అని సవాల్ విసిరారు. లేఖలోని అంశాలపై బహిరంగ చర్చకు తాము సిద్ధమని, తేదీ, వేదిక ఖరారు చేయాలని రేవంత్‌రెడ్డికి సవాల్ చేశారు. రుణమాఫీ చేయలేదని ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలు మహారాష్ట్రలో తమ విజయావకాశాలను దెబ్బ తీస్తాయని కాంగ్రెస్ అధిష్ఠానం గ్రహించి ఆదేశిస్తేనే ప్రధానికి ఆగమేఘాల మీద రేవంత్‌రెడ్డి లేఖ రాశారని ఆరోపించారు.

కాంగ్రెస్‌వన్నీ పచ్చి మోసాలు: కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

తెలంగాణలో కాంగ్రెస్ చెప్పేవన్నీ అబద్ధాలేనని ఆ పార్టీ అంటేనే పచ్చిమోసమని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ధ్వజమెత్తారు. అంకెల గారడీలతో ప్రజలను నిట్టనిలువునా మోసం చేస్తున్నదని, రుణమాఫీ అంశమే అందుకు నిదర్శనమని సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అసలు తెలంగాణలో పంటరుణాలు తీసుకున్న రైతులెందరు? రూ.2లక్షల్లోపు రుణాలున్నవారెందరు? మాఫీ అయిన వారెందరు? లెక్కలన్నీ బయటపెట్టాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ చెప్పినదాంట్లో మూడోవంతు కూడా మాఫీ జరగలేదని తెలిపారు.

రుణమాఫీ పూర్తయ్యాకే రైతుభరోసా

- మరో 20 లక్షల మందికి మాఫీ చేయాలి: తుమ్మల

హైదరాబాద్, అక్టోబర్ 7 (నమస్తే తెలంగాణ): 'ఆగస్టు 15 నుంచి ఇప్పటి వరకు 22 లక్షల మంది రైతులకు రూ.18 వేల కోట్ల రుణాలు మాఫీ చేశాం. మరో 20 లక్షల మందికి మాఫీ చేస్తాం.. ఆ తర్వాతే రైతుభరోసా ఇస్తాం' అని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు స్పష్టంచేశారు. సోమవారం గాంధీభవన్‌లో కార్యకర్తలతో ముఖాముఖి అనంతరం మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వంపై రైతుల్లో ఎలాంటి వ్యతిరేకత కనిపించడంలేదని మీడియా ప్రతినిధి అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. తెలంగాణలో రూ.18 లక్షల కోట్ల రుణాలు మాఫీ చేసిన విషయం ప్రధానికి కనిపించడం లేదా? అని ప్రశ్నించారు.

సగం మందికే మాఫీ

రుణమాఫీ విషయంలో సీఎం, వ్యవసాయ మంత్రి పరస్పర విరుద్ధంగా మాట్లాడటం చర్చనీయాంశమైంది. సీఎం రేవంత్ ప్రధానికి రాసిన లేఖలో అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేశామని ప్రస్తావించారు. ఆ మరునాడే మంత్రి తుమ్మల 22 లక్షల మందికి రుణమాఫీ చేశామని, మరో 20 లక్షల మందికి వర్తింపజేస్తామని చెప్పడం గమన్నార్రం. అంటే సగం మంది రైతులకే రుణమాఫీ చేశామని మంత్రి పరోక్షంగా అంగీకరించినట్టయ్యింది. కాగా, 50% రైతులకే రుణాలు మాఫీ అయ్యాయని మాజీ మంత్రి హరీశ్‌రావు చెప్పిన మాటలకు మంత్రి వ్యాఖ్యలు బలం చేకూరుస్తున్నాయి.

MYTHRI రాజధాని 70 ఎంఎం ఏ/సి – దిల్‌సుఖ్‌నగర్ 11.30, 2.30, 6.30, 9.30
PVR ఆర్.కె - బంజారాహిల్స్ | PVR ప్రెస్టన్ ప్లైమ్ - గచ్చిబౌలి | PVR ఐకాన్ - హైటెక్ సిటీ | PVR ATRIUM మాల్-గచ్చిబౌలి | PVR ఎస్2 ఎ/సి - మల్లాపూర్ | INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ | INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ | INOX సత్యనెక్లెస్ మాల్ - కవాడిగూడ | INOX అశోక ఎ/సి - వై.జంక్షన్ | AMR ఎఎంఆర్- మౌలాలి | MOVIETIME ప్లాటినమ్-అమీర్‌పేట్ | MOVIETIME ప్లైమూల్-సనత్‌నగర్ | MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి | Cinépolis లులు మాల్- కూకట్‌పల్లి | Cinépolis CCPL- మల్కాజ్‌గిరి | Cinépolis డి.ఎస్.ఎల్-ఉప్పల్ | Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్ | Cinépolis సుధ ఎ/సి - శాలిబండ | మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ | మీరజ్ సినిమాస్ - చందానగర్ | మీరజ్ సినిమాస్ - ఐదీఎల్ | రాఘవేంద్ర- మల్కాజ్‌గిరి | లక్ష్మీనరసింహ- మియాపూర్ | పీవీఆర్ సెంట్రలిమాల్-పంజాగుట్ట | పీవీఆర్ ఇనార్బిట్‌మాల్-మాదాపూర్ | పీవీఆర్ నెక్సస్ మాల్-కూకట్‌పల్లి | పీవీఆర్ గలేరియా-పంజాగుట్ట | పీవీఆర్ పివిఆర్-ఎర్రమంజిల్ | పీవీఆర్ పీవిఆర్-మూసారంబాగ్ | పీవీఆర్ ఐకాన్-హైటెక్ సిటీ | పీవీఆర్ ఎస్2 ఎ/సి-మల్లాపూర్ | పీవీఆర్ ఎస్2 ఎ/సి-వరంగల్ | ఏషియన్ శ్రీదేవిమాల్-హన్మకొండ | లక్ష్మి-మహబూబాబాద్ | కెపిఎస్ (అభిత్న)-ఖమ్మం | పరమేశ్వర-కొత్తగూడెం | శ్రీనివాస-జగిత్యాల | శ్రీనివాస-కరీంనగర్ | పివిఆర్ వేణు-నిజామాబాద్ | పివిఆర్ వేణు-నిజామాబాద్ | ఏషియన్ ఉషాప్రసాద్-నిజామాబాద్ | ప్రియా-కామారెడ్డి | పివిఆర్ జీవన్‌రెడ్డి-ఆర్మూర్ | ఎడిబి పీవీఆర్-మహబూబ్‌నగర్ | ఏషియన్ తిరుమల-సూర్యాపేట్ | సత్యలక్ష్మి-అచ్చంపేట్ | పివిఎస్ సినీమ్యాక్స్-నల్గొండ | ఏషియన్ సాయిదత్త-మెదక్ | సటరాజ్-సంగారెడ్డి | వెంకటేశ్వర-కోదాడ | మహేశ్వరి-ఆదిలాబాద్ | వెంకటేశ్వర-మంచిర్యాల | ఏషియన్ లక్ష్మి-తాండూరు | మీరజ్ సినిమాస్-రాయచూర్ | MYTHRI MOVIE DISTRIBUTORS LLP

సప్తగిరి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ -11.00,2.00,6.00,9.00
PVR ఆర్.కె - బంజారాహిల్స్ | PVR సెంట్రలిమాల్- పంజాగుట్ట | PVR ఇనార్బిట్‌మాల్- మాదాపూర్ | PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి | PVR గలేరియా - పంజాగుట్ట | PVR పివిఆర్- ఎర్రమంజిల్ | PVR పీవీఆర్ - మూసారంబాగ్ | PVR ప్రెస్టన్ ప్లైమ్ - గచ్చిబౌలి | PVR ఐకాన్ - హైటెక్ సిటీ | PVR ATRIUM మాల్-గచ్చిబౌలి | PVR ఎస్2 ఎ/సి - మల్లాపూర్ | INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ | INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ | INOX ప్రిజమ్- గచ్చిబౌలి | INOX సత్యనెక్లెస్ మాల్ - కవాడిగూడ | INOX అశోక ఎ/సి - వై.జంక్షన్ | AMR ఎఎంఆర్- మౌలాలి | MOVIETIME ప్లాటినమ్-అమీర్‌పేట్ | MOVIETIME ప్లైమూల్-సనత్‌నగర్ | MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి | Cinépolis లులు మాల్- కూకట్‌పల్లి | Cinépolis CCPL- మల్కాజ్‌గిరి | Cinépolis డి.ఎస్.ఎల్-ఉప్పల్ | Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్ | Cinépolis సుధ ఎ/సి - శాలిబండ | మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ | మీరజ్ సినిమాస్ - ఐదీఎల్ | మీరజ్ సినిమాస్ - చందానగర్ | రాఘవేంద్ర- మల్క